ప్రచురణ తేదీ : 05-13-2019 రచయిత పేజీని సమర్పించినవారు:______

# వంగూరి సుబ్బారావు

## ప్రకాశకుల విజ్ఞప్తి

సుప్రసిద్ధపరిశోధకులును, ప్రఖ్యాతగ్రంథకర్తలు నగు కీ.శే.పండిత వంగూరి సుబ్బారావు పంతులుగారి 'శతకకవుల చరిత్రము' నేటికి సవరింపఁబడిన నూతన ముద్రణము (రివైజ్డు ఎడిషను)ను ఆంధ్రవిద్వల్లోకమునకు సమర్పింపగలిగి నందులకు మా యిలవేలుపగు శ్రీప్రత్యక్షరామచంద్రమూర్తికి వందనము లర్పించుచున్నాము.

ఆంధ్రవిద్వల్లోకమున నఖండ ఖ్యాతి నార్జించిన కీ.శే. శ్రీ సుబ్బారావుగారి గ్రంథముల నెఱుంగని వారుండరు. వారు రచించిన గ్రంథములలో అప్పుడు వారు ప్రకటించిన ఊహలు కొన్ని నేడు సిద్ధాంతము లగుటయే పరిశోధనలో వారికిఁగల దీర్ఘదర్శిత్వమును వెల్లడిచేయుచున్నవి. ఇంతేగాక వారి గ్రంథములలో అనేక విషయములను అనేక గ్రంథకర్తలు తరువాత వెలువడిన తమ గ్రంథములలో పేర్కొనుట వలనకూడ శ్రీ సుబ్బారావుగారి గ్రంథముల ప్రాముఖ్యత స్పష్టపడుచున్నది.

మేమీ సంవత్సరమున ప్రకటించిన కీ.శే. పండిత వంగూరి సుబ్బారావుపంతులుగారి 1. ఆంధ్రవాఙ్మయ చరిత్రము. 2.శతకకవులచరిత్రము, అను రెండు గ్రంథములకును, సద్గ్రంథముల యెడలను, గ్రంథకర్త అమూల్య పరిశోధనల

మొదలను గౌరవాధిపానములుగాగో, భాషపరితో పరిష్కారముగ నెంచుకొని, అనుబంధములను, పీఠికాదులను వ్రాసి సమకూర్చియు, ఏతద్గ్రంథములు ప్రకటనకై మమ్ము ప్రోత్సహించియు, అనేక అమూల్య సలహాల నొసంగియు, సహాయపడిన ప్రఖ్యాత పరిశోధకులును, బహు గ్రంథకర్తలును, విశాల హృదయులును, మదరాసు విశ్వవిద్యాలయాంధ్ర శాఖాధ్యక్షులును, మా శ్రేయోభిలాషులు నగు విద్యారత్న శ్రీనిడుదవోలు వేంకటరావు, ఎం.ఏ., గారికి మా కృతజ్ఞతానేకవందనము లర్పించుచున్నాము.

ఈ గ్రంథ ముద్రణ ప్రారంభోత్సవ సందర్భమున (తే 26-5-57 ది) మా కమలకుమారి (పవర్) ప్రెస్ లెటర్‌ప్రెస్ విద్యుద్యంత్ర ప్రారంభోత్సవము జరిపిన పరిస్తుతాంధ్రప్రదేశ్ న్యాయ, దేవాదాయ, ధర్మాదాయ శాఖామాత్యులగు గౌ॥ శ్రీ గ్రంధి వెంకటరెడ్డినాయుడు, బి. ఏ; బి. ఎల్., గారి సమక్షమున జరిగిన మహాసభలో, ఏతత్సభాధ్యక్షులైన శ్రీయఱ్ఱమిల్లి నారాయణమూర్తి పంతులు, బి.ఏ.,బి.ఎల్., గారు, ఈ గ్రంథ ముద్రణకై వేయినూటపదార్ల సహాయ్యములే గాక ఇంకను తమకు వీలైనంత అధికముగ విరాళము నొసంగెదమని వాగ్దాన మొసగ్గి మాకు ప్రోత్సాహ మొసంగినందులకు వారికి మా నమోవాకములు! ఉదార హృదయులును, వదాన్యశేఖరులును, భాషాపోషకులు నగు శ్రీ రాజా

యణమూర్తిపంతులుగారికి పరమేశ్వరుఁడు సర్వశుభముల నొసంగుఁగాక!

ఈ మహాగ్రంథములో నిదివఱకున్న ౨౦౦ కవుల చరిత్రములును గాక - అనుబంధములో ౧౮౩ గురు కవుల చరిత్రములు చేర్చఁబడినవి. మూల గ్రంథములోఁగల కొందరు కవుల చరిత్రలలో క్రొత్త పరిశోధనలవలన తేలిన విషయములీ యనుబంధమునఁ జేర్చఁబడినవి. అనేక శతకములనుండి మచ్చుపద్యము లుదాహరింపఁబడినవి.

ఈ గ్రంథము మొత్తము 1000 పుటలు దాటిపోయినను, యింకను అనేకమంది శతకకవులు మిగిలిపోవుట తటస్థించినది. వారిలో ప్రఖ్యాతకవులగు శ్రీఆదిభట్ల నారాయణదాసు, శ్రీభోగరాజు నారాయణమూర్తి, శ్రీతిరుపతి వేంకటేశ్వరకవులు, శ్రీ వేంకటరామకృష్ణకవులు, శ్రీదువ్వూరి రామిరెడ్డి, శ్రీకూచి నరసింహము, శ్రీచిలకమర్తి లక్ష్మీనరసింహము, శ్రీ రెంటాల వేంకటసుబ్బారావు, శ్రీఆదిపూడి సోమనాథరావు, శ్రీ సెట్టి లక్ష్మీనరసింహము, శ్రీ దాసు శ్రీరాములు, శ్రీపురాణం సూర్యనారాయణతీర్థులు మొదలగువా రెందరో కలరు. అంతేగాక సంస్కృతశతకములను తెలుగుభాషలోని కనువదించిన కవులును - సంస్కృతభాషలో శతకములు రచించిన తెలుగుకవులును కొందరు కలరు.

అందువలన ఈ గ్రంథములో నున్న నాలుగుభాగములును - అనుబంధములో నాలుగుభాగములును గాక, ప్రత్యే

కముగ ఐదవభాగమును ముద్రించుచున్నాము. ముద్రణ సాగుచున్నది.

ఈ గ్రంథము చివర శతకకవుల యొక్క అకారాద్యనుక్రమణికయును — వారి నామముల క్రమముగా వారు రచించిన శతకముల పేరులును ప్రకటింపబడినవి. ఇదియొక నూతన పద్ధతి. ఈ అనుక్రమణికలో మొత్తము రమారమిగ 900 శతకకవులు చేర్చబడినారు. వారు రచించిన రమారమి 1200 శతకములపేర్లు కూడ చేర్చబడినవి. ఈ శతకములలో ముద్రితములు — అముద్రితములు — అలభ్యములు కూడ కలిసి ఉన్నవి. అట్లే పైన వివరించిన రమారమి 900 కవులలో, ఈ గ్రంథములో 800 కు పైగా కవులచరిత్రలు మాత్రమే ప్రకటింపబడినవి. ఐదవభాగములో ఎందరు కవులు చేర్చబడుదురో ప్రస్తుతము చెప్పజాలము. వివరములు తెలియని కవులు చాలమంది ఉందురు. కొందఱు కవులు కొన్ని శతకములు రచించినట్లు తెలియుచున్నది కాని అవి లభ్యమగుట లేదు. అందువలన వాటి నామములుకూడ తెలియుట కవకాశములేదు. ఉదాహరణకు — ఏకామ్రనాథకవి, పెద్దయకవి, వెలిచేటి వేంకటరామప్రధాని, పోచిరాజు వీరకవి — మొదలగు కవుల శతకములు లభ్యమగుటలేదు.

ఈ గ్రంథము సమగ్రముగను — సప్రమాణముగను ఉండుటకై వలయు ప్రయత్నములను మా శక్తివంచన